# సహాయక చర్యలు ముమ్మరం

## వర్షబీభత్సం నుంచి తేరుకుంటున్న గ్రామస్తులు

## యుద్ధప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మర్‌కు రిపేర్లు



పునరుద్ధరించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌న

**దౌల్తాబాద్, మే 22, ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం తిరుమాలాపూర్ గ్రామంలో భారీ ఈదురు గాలులకు నెలకొరిగిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తిరుమాలాపూర్ గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దుస్థితిపై బుధవారం నాటి వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు వెనువెంటనే స్పందించారు. ఉదయం నుంచే రంగంలోకి దిగిన అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మన్‌కు మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ కుంద్రు సంతోష ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ఎదుగుదలే లక్ష్యంగా, నిరంతరం గ్రామాభివృద్ధే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామని, ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చూపే చొరవ అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇదే పట్టుదలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతామని ఆమె స్పష్టం చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# యుఎల్‌సి ఆఫీసులో ఎసిబి కలకలం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యుఎల్‌సి) కార్యాలయంలో శుక్రవారం ఎసిబి సోదాలతో ఒక్కసారిగా కలకలం రేగింది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ ఆదాయానికి మించి అక్రమంగా ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై ఆయన ఛాంబర్ తోపాటు వివిధ విభాగాల్లోనూ ఎసిబి ఆకస్మిక దాడులు చేపట్టింది. శుక్ర వారం వంశీమోహన్ విధులకు హాజరు కాలేదు. ఎసిబి డిఎస్‌పి వి.వి.చలపతి ఆధ్వర్యంలో ఉదయమే ఆయన నివా సానికి వెళ్లి.. వంశీమోహన్‌ను అదు పులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం. ఎసిబి అధికారులు దాడులు, సోదాలు చేస్తున్న విషయం జిల్లా కలెక్టరేట్‌లో చర్చనీయాంశంగ మారింది.



సోదాలు నిర్వహిస్తున్న ఎసిబి డిఎస్‌పి



డ్రంక్ ఎన్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్న పోలీసులు

# చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు

## ఎస్పీ స్నేహ మెహ్రా

## జిల్లా వ్యాప్తంగా నాకాబందీ తనిఖీలు

**వికారాబాద్, మే 22, ప్రభాతవార్త:** చట్టాన్ని, నిబంధనలను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారని, ఇందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా ముమ్మ రంగా నాకాబందీ తనిఖీలు నిర్వహించి నట్లు ఆమె తెలిపారు. గురువారం రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన కూడళ్లు, చౌరస్తాలు, ప్రధాన రహదారులతో పాటు సరిహద్దుల్లో పోలీసులు ఏకకాలంలో అత్యంత అప్రమత్తంగా ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిని నియంత్రించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై నిఘా ఉంచడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు ఎస్పీ వివరించారు.

**109 మందిపై డ్రంక్ ఎన్ డ్రైవ్ కేసులు**

ఈ తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహ నాలు నడుపుతూ పట్టుబడిన వారిపై 109 డ్రంక్ ఎన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని, అలాగే సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 23 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించామని ఎస్పీ తెలిపారు.

ఈ తనిఖీలలో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ.. పాపిల్లాన్ డివైస్ ద్వారా పాత నేరస్థులు, అనుమానితుల వేలిముద్రలను సేకరించి వారి నేర చరిత్రను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం భవిష్యత్తులోనూ ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని, వాహన దారులు, ప్రజలు పోలీసు లకు సహకరిం చాలని ఎస్పీ స్నేహ మెహ్రా పిలుపునిచ్చారు.

జవహర్‌నగర్

# సిఎం చెంతకు పంచాయితీ



- డంప్ యార్డ్ పరిస్థితులను సమీక్షించిన అఖిల పక్షం
- మూడు కార్పొరేషన్ల పరిధి నుంచి రోజూ 10 వేల మెట్రిక్ టన్నుల చెత్త
- 'రాంకీ' వ్యర్థాల నిర్వహణ తీరుపై ప్రజాప్రతినిధుల అసంతృప్తి
- కాలుష్యం కోరల్లో స్థానికులు
- భాగ్యనగరం చెత్త వికేంద్రీకరణకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- నగరానికి నలువైపులా కొత్త యార్డులకు ప్రతిపాదన
- త్వరలోనే సమగ్ర నివేదికతో రేవంత్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం

**జవహర్‌నగర్, మే 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహా నగరానికి ప్రధాన సమస్యగా మారిన జవహర్ నగర్ డంప్ యార్డ్ కాలుష్యానికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రజా ప్రతి నిధులు, అధికారులు అడుగులు వేస్తున్నారు. అన్ని రాజకీ య పక్షాల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం.. మల్కా జ్‌గిరి నగరపాలకసంస్థ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి నాయ కత్వంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు శుక్రవారం జవ హర్ నగర్ డంప్ యార్డ్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షి ంచారు. అనంతరం హైదరాబాద్ ఇంట ిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ప్లాంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డంప్ యార్డ్ నిర్వహిస్తున్న 'రాంకీ' సంస్థ అనుసరిస్తున్న వ్యర్థాల నిర్వహణ విధానాలు, కాలుష్య నియంత్రణ చర్యల గురించి అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఎస్టీపీ ప్లాంట్ పనితీరుపై అసహనం**

జవహర్ నగర్ పరిసర ప్రాంతాల్లో నీటి కాలుష్యాన్ని అరికట్టేం దుకు ఏర్పాటు చేసిన ఎస్టీపీ ప్లాంట్ (మురుగునీటి శుద్ధి ప్లాంట్) పనితీరుపై ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్లాంట్ సరిగ్గా పనిచేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అలాగే, సంస్థ కేటాయించాల్సిన సీఎస్ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులను చాలా తక్కువ మొత్తం లో ఖర్చు చేస్తోందని తెలిపారు. దీనివల్ల స్థానికులకు కనీస తాగునీరు, సరైన వైద్య సదుపాయాలు కూడా అందడం లేదని, ఈ నిధులను స్థానిక ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ఉపయోగించాలని డిమాండ్ చేశారు.

**శాశ్వత పరిష్కారం ఇలా..**

ప్రస్తుతం మూడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధి నుంచి ప్రతి రోజూ దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల చెత్త జవహర్ నగర్ డంప్ యార్డ్‌కు వస్తోందని, అందువల్లే ఇక్కడ సమస్య ఇంత తీవ్రంగా మారిందని అధికారులు వివరించారు. దీనికి దీర్ఘకాలిక, శాశ్వత పరిష్కారంగా హైదరాబాద్ నగరానికి నలువైపులా కొత్త డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల నగరంలో ఉత్పత్తయ్యే చెత్త వేర్వేరు ప్రాంతాలకు తరలిపోయి, జవహర్ నగర్‌పై ఉన్న భారం, కాలుష్యం గణనీయంగా తగ్గుతుందని అధికారులు వెల్లడించారు.

**కాలుష్య నివారణ చర్యలపై మరోసారి భేటీ**

ఈ సమస్యపై కేవలం చర్చలతోనే ఆగకుండా, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు రాంకీ సంస్థ ప్రతినిధులు అంతా కలిసి త్వరలోనే మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. జవహర్ నగర్ సమస్యలు, కాలుష్య నివారణ చర్యలు, కొత్త యార్డుల ఏర్పాటుపై ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేసి, తదుపరి చర్యల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించనున్నారు.

ఈ కీలక సమీక్షా సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, జవహర్ నగర్ మాజీ మేయర్లు కావ్య, శాంతి కోటేష్ గౌడ్, రగిడి లక్ష్మారెడ్డి, జవహర్ నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు బింగి లావణ్య సతీష్ గౌడ్, జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రారా సతీష్, యాంటీడంప్ యార్డ్ జేఏసీ (రితిది) సభ్యులు, రాంకీ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



మహేందర్‌రెడ్డి, కలెక్టర్‌లకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే శంకర్, సర్పంచ్‌లు

ప్రజాభిప్రాయాన్ని కాదంటే

# రాజీనామా

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ఎమ్మెల్యే శంకర్

**రంగారెడ్డి అర్బన్, మే 22, ప్రభతవార్త:** ప్రజల మనోభావాలను విస్మరించి సిద్ధా పూర్‌లో డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయిస్తే తామంతా రాజీనామాలకు కూడా సిద్ధమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిం చారు. ప్రజల ప్రయో జనాలే తమకు ముఖ్య మని, సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య భద్రత దృ ష్ట్యా ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తూరు మండలం సిద్ధా పూర్‌లో ప్రతి పాదిత డంపింగ్ యార్డ్ ఏర్పా టును వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

కొంగరకలాన్‌లో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశం వేదికగా ఈ అంశం చర్చనీయాం శమైంది. డంపింగ్ యార్డ్ కోసం ఎట్టి పరిస్థి తుల్లోనూ భూమి కేటాయించవద్దని డిమాండ్ చేస్తూ కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని పలువురు సర్పంచులు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ సి.నారా యణ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రజల అభిప్రా యాలను పరిగణనలోకి తీసుకో కుండా అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని సూచిం చారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగించే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సమం జసం కాదని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ సిద్ధాపూర్ గ్రామం పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. దుర్వా సనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయానికి గౌరవం ఇవ్వాలని, ప్రజల అభీష్టానుసారమే ప్రభు త్వం ముందుకు సాగాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ప్రియురాలు దూరమైందని.. యువకుడు ఆత్మహత్య

**ఎల్.బి.నగర్, మే 22 ప్రభాతవార్త:** డిప్రె షన్‌తో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈ సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్‌జానీ తెలిపిన వివరాల ప్రకారం... నాగోలు 30 అన్నారంలో నివాసం ఉండే పాండుగాయల సుబ్బారావుకు ఇద్దరు కుమారులు. ప్రైవేటు ఉద్యోగం చేసే పెద్ద కుమారుడు పి.తిరుమల ్(24)కు మూడు మిగతా 3లో



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

స్వయం సహాయక సంఘాల

# విజయాలు అద్భుతం

## కుటీర పరిశ్రమల ద్వారా లాభాల బాట

## మహిళల సాధికారతే మా లక్ష్యం

## ప్రజాపాలన సంబురంలో కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 22, ప్రభాతవార్త :** ప్రభుత్వం మహి ళలను కేంద్ర బింధువుగా పెట్టి సంక్షేమ పథకాలను అమలు చేస్తుం దని, అర్హులైన ప్రతి లబ్దిదారులకు నేరుగా పాదర్శకంగ సంక్షేమ పథకాలు అందజేస్తుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొ న్నారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని అంతాయిపల్లిలోని ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్‌లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. దీనిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్‌రెడ్డి, జిల్లాలోని మూడు మున్సిపాల్టీల మున్సిపల్ చైర్మన్లు కె.శిరీష కృష్ణారెడ్డి, జాము రవి, శ్రీదేవి, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్టీఎ మెంబర్ బి.జైపాల్‌రెడ్డిలు, డిఆర్ఓ చంద్రావతి, ఆర్డీఓలు రాజేశ్‌కుమార్, శ్యాంప్రకాశ్, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ జిల్లా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని ముందుగా వినిపించారు. ఆ తరువాత సమావేశంలో కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ... మహిళల సాధికారత, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ ఆలోచన విధానంతో పథకాలు రూపొందించి అమలు పరుస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు సాధిస్తున్న విజయాలను కలెక్టర్ వివరించారు. కుటీర పరిశ్రమల్లో రాణిస్తూ హైదరాబాద్‌లోని శిల్పారామంలో స్టాల్స్ ఏర్పాటు చేసుకుని లభాలు ఆర్జించే స్థాయికి ఎదిగారని అన్నారు. పేదరికం, నిరుద్యోగం వంటి అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లో మహిళలు రాణించటానికి ప్రభుత్వం చేయూత అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఆర్టీసి బస్సులు, పెట్రోల్ బంకులు, గానుగ నూనె తయారు వంటి యూనిట్స్ ఏర్పాటులో మహిళలు విజయం సాధిస్తున్నారని కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. రైతు భరోసా, రైతుబీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, సన్నవడ్లకు భోనస్ అందించటంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని, స్థలాలు లేని వారి కోసం డబుల్‌బెడ్‌రూమ్స్‌లో ఖాళీగ ఉన్న చోట్ల ఇవ్వటానికి పరిశీలన జరుగుతుందన్నారు. మహాలక్ష్మి బస్సు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలను ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. వడ్డీలేని రుణాలు, కొత్త రేషన్‌కార్డులు, మహిళాశక్తి బ్యాంకు మిగతా 3లో

# ఫ్యూచర్ సిటీపై విమర్శలు వద్దు

- ప్రపంచ పెట్టుబడులకు స్వర్గధామం
- రెండేళ్లలో జిల్లాలో అభివృద్ధి పరుగులు
- జిల్లాస్థాయి ప్రజాపాలన వేడుకలో ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి





మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి

**రంగారెడ్డి అర్బన్, మే 22, ప్రభాతవార్త:** ప్రజా పాలనతో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని, ఫ్యూచర్ సిటీ ప్రపంచ పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడమే కాకుండా సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేస్తోందని ఆయన తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి ప్రజలతో కలిసి బీపీ పరీక్ష చేయించుకున్నారు. అనంతరం రాష్ట్ర గీతాలాపనతో సమావేశం ప్రారంభమై, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రెండేళ్లలో రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీసిందన్నారు. జిల్లాలో 2 లక్షల 97 వేల మంది రైతులకు రూ.722 కోట్ల రైతు భరోసా అందించామని, రైతు బీమా పథకం కింద 735 మంది రైతు కుటుంబాలకు రూ.367 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున మొత్తం 16,050 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.22 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలో లక్షా ఆరు వేల కొత్త రేషన్ కార్డులు జారీ మిగతా 3లో

- హైదరాబాద్‌లో చివరి మ్యాచ్‌కు పోటెత్తిన జనం
- క్రేజ్ పెంచిన కోహ్లి..
- అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ ఆటపై ప్రేక్షకుల కేరింతలు
- సిటీలో ట్రాఫిక్ మళ్లింపు..
- రాత్రి 12 వరకు ఆర్టీసీ, మెట్రో సేవలు

# ఉప్పల్‌లో సిక్సర్ల హోరు..







**ఉప్పల్, మే 22 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శుక్రవారం జరిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు. ఈ సీజన్‌లో హైదరాబాద్‌లో ఇదే చివరి మ్యాచ్ కావడంతో విఐ పిలు, రాజకీయ నేతలు భారీగా తరలివచ్చారు. ఈ మ్యాచ్‌లో బెంగుళూరు జట్టు నుంచి విరాట్ కోహ్లి రానుండడంతో మ్యాచ్‌కు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు కాంప్లమెంటరీ టిక్కెట్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించారు. సన్‌రైజర్స్ ఒపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ క్రీజ్‌లో రావడంతో ప్రేక్షకులు కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు మ్యాచ్ ప్రారం భం కాగా మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రేక్షకు లు స్టేడియం వద్దకు తరలివచ్చారు. ఈ నేపథ్యం లో స్టేడియం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా ఉప్పల్ వైపు భారీ వాహనాలను మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 వరకు అనుమతిం చలేదు. నాగోల్ హబ్సిగూడ, బోడుప్పల్అంబ ర్‌పేట మార్గాల్లో ట్రాఫిక్ మళ్లించారు. భారీ వాహ నాలను ఉప్పల్ జంక్షన్ వైపు అనుమతించలేదు. వరంగల్ నుంచి వచ్చే భారీ వాహనాలు ఘట్కేసర్ వద్ద ఓఆర్ఆర్ పైకి, తార్నాక నుంచి వచ్చే వాహనాలను హబ్సిగూడ ఎక్స్ రోడ్ వద్ద నాచారం మీదుగా, ఎల్బీనగర్ వైపు వచ్చే వాహ నాలను నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద బోడుప్పల్, చెంగిచెర్ల వైపు మళ్లించారు. ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా ప్రేక్షకులు మెట్రో లేదా ఆర్టీసీ బస్సులను రాత్రి 12 గంటల వరకు నడిపించారు.

**బ్లాక్ మార్కెట్‌లో యధేచ్ఛగా టిక్కెట్ల విక్రయాలు :**

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడి యంలో శుక్రవారం జరిగే మ్యాచ్‌కు యధేచ్ఛగా బ్లాక్‌లో టిక్కెట్లు విక్రయించారు. పోలీసులు పలు చోట్ల గస్తీ ఏర్పాటు చేసినా స్టేడియం బయట కొందరు టిక్కెట్లు విక్రయించారు. కాంప్లమెంట రీతోపాటు, ఇతర టిక్కెట్లు ముందుగానే తమ వద్ద ఉంచుకుని విక్రయాలు చేశారు. స్టేడియంలో మొత్తం సామర్థం 39 వేల సీట్లు. ఇందులో వి ఐపిలు, అధికారులకు ఇచ్చే ఉచిత కాంప్లిమెంటరీ పాసులు కాకుండా సుమారు 30 నుండి 32 వేల టికెట్లు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కానీ, ఆన్‌లైన్ సేల్స్ ప్రారంభం కాగానే దాదాపు 3 లక్షల మందిని క్యూలో చూపించి, అసలు టికెట్లు బుక్ చేసుకునే లోపే వేలాది టికెట్లు కంటికి కనిపించకుండా మాయమైపోయాయి. అసలు ధర రూ.950గాగా ఉన్న సాధారణ టికె ట్లను బ్లాక్ లో రూ. 10 వేల నుండి రూ. 20 వేల వరకు అమ్ముతుండగా, రూ. 10 వేల వి లువైన కార్పొరేట్ బాక్స్ టికెట్లను ఏకంగా రూ.1 లక్ష వరకు విక్రయించినట్లు ఫిర్యాదులు వచ్చాయి.





ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

**కుల్కచర్ల, మే, 22: ప్రభాతవార్త :** వలసల నివారణకు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కవిత రాజునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాశ్యనాయక్ తాండ గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో సర్పంచ్ కవిత రాజునాయక్ మాట్లాడుతూ.. ఎండలు ఎకువ ఉండడంతో ప్రజలకు మంచినీరు ఎంతో అవసరమని వెంట తేచ్చుకోవాలని సూచించారు. ఉపాధిహామీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరి పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎండల పెరిగిపోవడంతో ఉదయం సమయంలోనే పనులు పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని సూచించారు. పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, ఉప సర్పంచ్ నూరి తుక్య నాయక్, వార్డు సభ్యులు దేవుజ, సుశిల, వెంకట్, మేటి నరహరి, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వ్య.కా.స మహాసభలను జయప్రదం చేయండి

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త:** జూన్ 13, 14 తేదీలలో షాద్‌నగర్‌లో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 12వ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరు జగన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశం డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ మాట్లాడుతూ జిల్లాలో రియల్ ఎస్టేట్ పేరుతో పేదల భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత దగ్గరగా పనిచేయడానికి ఈ జిల్లా మహాసభలను షాద్నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు సిహెచ్ జంగయ్య, కాకి రమేష్, సహాయ కార్యదర్శులు కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జగన్

## మున్సిపల్ కార్మికులకు 26 వేలు జీతం ఇవ్వాలి

**ఘట్‌కేసర్ రూరల్, మే 22, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేసి నెలకు 26 వేల రూపాయల జీతం ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి చింతల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలంలోని చౌదరిగూడ, కొర్రెముల, కాచవాని సింగారం, ప్రతాప సింగారం తదితర గ్రామాలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులతో సీఐటీయూ నేతలు కొర్రెముల గ్రామంలో సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి మాట్లాడుతూ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, నెలకు 26 వేల జీతం ఇవ్వాలని, ఉద్యోగంలో ఉండి మరణించిన కార్మికుల చావుకి తక్షణమే 30 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తూ మరణించిన కార్మికుడి కుటుంబానికి 30 లక్షల పరిహారం ఇవ్వాలని, ఉద్యోగ పదవి విరమణ పొందిన వారికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని, 60 సంవత్సరాలు పూర్తి అయిన కార్మికుల స్థానంలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశమివ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్‌లో కలిసిన పంచాయతీ వర్కర్లకు ఎనిమిది నెలల ఏరియల్ నగదు ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి ఐడెంటింటి కార్డు మంజూరు చేయాలని, ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిహెచ్‌ఎంసీ మున్సిపల్ కార్మికులకు తమ డిమాండ్‌లను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 25 వ తేదిన మున్సిపల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని కార్మికులకు సీఐటీయూ నేత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలతో పాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి చింతల యాదయ్య

## అధిక దిగుబడి వచ్చే విత్తనాలను ఎంపిక చేసుకోండి

**పూడూరు, మే 22, ప్రభాతవార్త :** నాణ్యతగల్ల విత్తనాలు వాడితే అధిక దిగుపడి వచ్చే అవకాశం ఉందని సర్పంచుల సంఘం అధ్యక్షుడు బి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ రైతువేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పద్ధతి పాటిస్తే వ్యవసాయరంగం అభివృద్ధి చెందుతుందని సూచించారు. రాజేంద్రనగర్ వరి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ స్వర్ణలతాదేవి మాట్లాడుతూ పంటమార్పిడి చేయాలని, సేంద్రీయ వ్యవసా యంపై మొగ్గుచూపాలని, వివిధ రకాల వరిపంటలో అధిక దిగుబడి వచ్చే విత్తనాలను ఎంపిక చేసుకో వాలని సూచించారు. శాస్త్రవేత్త డా.అనూష మాట్లాడుతూ రైతులు సిఫార్సు మోతాదులో యూరి యాను పంటలలో వాడాలని వివరించారు. వివిధ రకాల పంటలలో పాటించవలసిన సమగ్ర సస్య రక్షణ చర్యలు, సాగునీటి పొదుపు పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ప్రభాకర్, ఎఇఒలు ఇలియజ్, మహిపాల్, పంచాయతీ కార్యదర్శి పరుషరాములు, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎఎంసి డైరెక్టర్ రమేష్, పిఎసిఎస్ మాజీడైరెక్టర్ చెన్నయ్యగౌడ్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతువేదికలో పాల్గొన్న అధికారులు

## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**కుల్కచర్ల, మే 22, ప్రభాతవార్త:** ఐదేళ్లు దాటిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు అక్బర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెరువుముందలి తండా (కె) గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్బర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ దేవిబాయి దేవుజ నాయక్‌తో కలిసి ప్రజల ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నాణ్యమైన విద్య, భోజనం, పుస్తకలు ఉచితంగా ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకల సౌకర్యలు కల్పిసుందని పేర్కొన్నారు.



బడిబాటలో పాల్గొన్న సర్పంచ్

## 150 కేజీల నల్లబెల్లం స్వాధీనం

**కడ్తాల్, మే 22, ప్రభతవార్త :** నాటు సారా తయారీ కోసం వాడే ముడి పదార్థాలను హైదరాబాదు నుండి నల్ల బెల్లం, పట్టిక వివిధ గ్రామాలకు తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి 150 కేజీల నల్ల బెల్లం, 15 కేజీల పటిక స్వాధీన పరుచుకున్నట్టు ఆమనగల్ ఎక్సైజ్ సిఐ బద్య నాథ్ చౌహాన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కడ్తాల్ టోల్ ప్లాజా దగ్గర వాహనాల సోదాలు చేస్తుండగా గేట్ దగ్గర అనుమానం ఉన్న వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 5 సంచులు ఒక్కొక్క సంచిలో 30 కేజీలు మొత్తంగా 150 కేజీల నల్ల బెల్లం లభించింది. అదే వాహనంలో చిన్న సంచిలో చెక్ చేయగా 15 కేజీల అల్లం (పటిక) లభించినట్లు సీఐ తెలిపారు. నాటు సారకు ఉపయోగించే ముడి సరుకులు తరలిస్తున్న ఆటో రిక్షా, పల్సర్ ద్విచక్ర వాహనంతో పాటు కడ్తాల్ మండలం సాలార్పూర్ గ్రామానికి చెందిన ఎన్ కోట్య, ఎన్ నరేష్ లను అరెస్టు చేసి నాటు సారకు ఉపయోగపడే ముడి సరుకులను స్వాధీన పరుచుకున్నట్లు సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు కృష్ణ ప్రసాద్, అరుణ్ కుమార్, సిబ్బంది చెన్నయ్య, మల్లికార్జున్ రెడ్డి, లింగయ్య, శివ ప్రసాద్, శ్రీను, ఉపేందర్ పాల్గొన్నారు.



## నేటి నుంచే నాణ్యమైన విత్తనాల విక్రయం

**అత్తాపూర్ మే22 ,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసా య విశ్వవిద్యాలయం వివిధ పరిశోధనా, రైతు విజ్ఞాన మరియు కృషి విజ్ఞాన కేంద్రాలలోని క్షేత్రాలలో శాస్త్రవేత్తల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్పత్తి చేసిన నాణ్యమైన మూల విత్తనాన్ని విశ్వవిద్యాలయం వివిధ జిల్లాలలో ఏర్పాటు చేసిన (27) విక్రయ కేంద్రాలలో ఈ నెల 23 నుండి 30 వరకు నిర్వహించే "విత్తన వారోత్స వాలలో" భాగంగా సిద్ధంగా ఉంచిన సుమారు 1230 టన్నుల విత్తన విక్రయాలు నేటి (శనివారం)నుంచి ప్రారంభమవుతా యని వర్సిటి ఉపకులపతి ప్రొ. అల్దాస్ జానయ్య ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మ ల నాగేశ్వర రావు రాజేంద్రనగర్లో లాంచనంగా ప్రారంభిస్తారు. కావున ఈ నెల 18 నుండి 23 వరకు అడ్వాన్స్ బుకింగ్ చేసుకొన్న రైతులు పట్టికలో చూపించిన ఆయా విక్రయ కేంద్రాల నుండి విత్తనాలను తీసుకెళ్ళాలని ఉపకులపతి రైతులను కోరారు. అదేవిధంగా అడ్వాన్స్ బుకింగ్ చేసిన రైతుల కు విత్తనాలు విక్రయించగా మిగిలిన విత్తనాన్ని ఇతర రైతులకు ఆయా కేంద్రాల వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉంటాయని తెలిపారు.

# ఆడుతూ పాడుతూ 'ఊడ్చేస్తుంటే'..

### చీపురు పట్టిన పాలకవర్గాలు

### పట్టణ కేంద్రాలు, గ్రామాలలో క్లీన్ అండ్ గ్రీన్

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త:** ఆడుతూ పాడుతూ ఊడ్చేస్తుంటే అలుపు సొలుపు ఏమున్నది అంటున్నారు.. చీపుళ్లు పట్టి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు రోడ్లన్నీ శుభ్రంగా ఊడ్చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, కౌన్సిలర్లు పెంటయ్య,, మురళీమోహన్, దిలీప్, చందు లాల్, మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది వార్డు ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు. నందిగామ నంది వెంచర్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.

**నందిగామ:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నందిగామ గ్రామపంచాయతీ సర్పంచ్ కొమ్ము కృష్ణ, పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో నంది వెంచర్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలు తొలగించి చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ ద్వారా తరలించారు. పాచిన ఆహార పదార్థాలు, చెత్తాచెదారంతో మురికి కోపంగా మారిన చెత్త డంపింగ్ యార్డ్ ను పంచాయతి కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి నేతృత్వంలో పారిశుద్ధ సిబ్బంది చేత ఎత్తివేయించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు అగ్గిప్రసాద్, దార సురేష్, చించేటి లతా శివ గౌడ్, నాయకులు శివ గళ్ళ సుమన్ , ఎర్రగారి రమేష్ , తడకల జంగయ్య, అంతయ్య తదితరులున్నారు.

**చేవెళ్ల :** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులోని అంగడి బజారు యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీలో రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని చె ప్పారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరిపై ఉందన్నారు. చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా తడిపొడి చెత్త వేర్వురుగా చేసి చెత్తబండిలో వేసి పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగిరెడ్డి, మద్యేల శ్రీనివాస్, కళ్యాణి, మాధవియాదిరెడ్డి, టి. నర్సింలు, నాయకులు, మున్సిపాల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుభ్రం చేస్తున్న చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి



క్లీన్ అండ్ గ్రీన్‌లో పాల్గొన్న నందిగామ నేతలు



చేవెళ్ల అంగడి బజార్లో రోడ్లను శుభ్రం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



కోట్‌పల్లిలో ధర్నా చేస్తున్న విఓఏలు



పెద్దేముల్‌లో నిరసన చేస్తున్న విఓఏలు

**కోట్‌పల్లి, మే 22, ప్రభాతవార్త:** తమకు రూ. 25 వేలు చొప్పున వేతనాలు చెల్లించాలని.. పదోన్నతులు, ఉద్యోగ భద్రత కల్పించాలని పలువురు విఓఏలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని ఐకెపి (సెర్ప్) పరిధిలో పనిచేస్తున్న విఓఏలు తమ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనలో పాల్గొన్న విఓఏ మండల అధ్య క్షులు దేవయ్య మాట్లాడుతూ తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. అర్హులైన వారిని సిసిలుగా ప్రమేట్ చేయా లని కోరారు. రూ.20 లక్షల బీమా సౌకర్యం, ట్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. జీఓ 58ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ధర్నాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వీఓఏలు కె.గోపాల్, మల్లేశం, నాగిరెడ్డి, సిద్దయ్య, నర్సిములు, రాజేందర్‌రెడ్డి, బ్రహ్మం, దేవదాస్, హుసెన్, మాధవి, జ్యోతి, వసంత, అమృత, మామత, సొమ్య, మనికేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

**కుల్కచర్లలో ర్యాలీ**

**కుల్కచర్ల :** సమస్యలను పరిష్కరించాలి కోరుతూ కుల్కచర్ల వీవోఎలు శుక్రవారం మండల ఐకెపి భవనం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ...తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెఆర్‌సి పాలసి వర్తింప జేయాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున్న అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, లలిత, గోపాల్ రెడ్డి, శివరాములు, నర్సింలు, చంద్రయ్య, కల్పన, మహేశ్వరి, అంబర్‌సింగ్, మల్లేష్, అచ్చమ్మ, మండల వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

**పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం**

**పెద్దేముల్, మే 22, ప్రభాతవార్త:** విఓఏల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని ఆ సంఘం మండల అధ్యక్షులు బి, భాగ్యలక్ష్మి హెచ్చరించారు. ఐకెపి విఓఏల రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు ( విఓఏ)లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే ఈ నిరసన చేపట్టామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విఓఏలకు గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, పని భారం తగ్గించి సమస్యలను వెంటనేపరిష్కరించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వమే తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో భవిషత్తులో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విఓఏల సంఘం కార్యదర్శులు టి.అనంతప్ప, క్రిష్ణయ్య, టి, ఇస్మాయిలప్ప, విఓఏలు కే.లాలయ్య, జి.నగేష్, అశోక్, గౌరమ్మ, సల్మా, నిర్మల, సరిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**మాడ్గుల :** రాష్ట్రంలోని ఐకేపీ వి.ఓ.ఏలు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట పట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతం,స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ తమకు సరైన గుర్తింపు,ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘాల రుణాల నిర్వహణ,పుస్తకాల నిర్వహణ,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సంఘాల సమావేశాల సమన్వయం వంటి కీలక బాధ్యతలను వి.ఓ.ఏలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామీణ మహిళల ఆర్థిక అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో ముఖ్యమైనదైనా, ప్రభుత్వం తమ సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న వి.ఓ.ఏలు, తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాడ్గుల మండల వి.ఓ.ఏ అధ్యక్షులు కట్ట ఈశ్వర్ మాట్లాడుతూ వి.ఓ.ఏలకు నెలకు కనీస వేతనం రూ.20 వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో ప్రమాదాలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నందున రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వి.ఓ.ఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ విధానం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## లారీని ఢీకొట్టిన కారు...ఒకరు మృతి

**అత్తాపూర్ మే22,ప్రభాతవార్త :** ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన రాజేం ద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేక రించారు. ఎస్సై రాఘవేందర్ వివరాల ప్రకారం.. రాజేంద్రనగ ర్ పరిధిలోని భవాని కాలనీలో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రభాత్ కుమార్ ఝా (35) శుక్రవారం రాయదుర్గం లోని సిట్కో కార్యాలయానికి హిమయాత్ సాగర్ ఓఆర్ఆర్ మీదుగా గచ్చిబౌలి వైపు వ్యాగన్‌ఆర్ కారులో వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై నిలిచి ఉన్న లా రీని వెనుక వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో కారు ఉన్న ప్రభాత్ కుమార్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.

# వెల్‌చాల్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం

**మోమిన్‌పేట్, మే 22. ప్రభాతవార్త:** మోమిన్‌పేట్ మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా భాగ్యనగరం ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు బైలూర్ యోగేష్ ప్రభు, విద్యభారతి క్షేత్ర బాలిక విద్య సహ సంయోజిక సంస్థకు చెందిన రాజేశ్వరి మాతాజీ, గోసేవ ప్రముఖ్ సంఘ ప్రచారక్ నుంచి శ్రీ వెంకట నివాస్ తదితరులు జ్యోతిప్రజలన చేసి సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గంచెర్వు, మొరంగపల్లి, ఎన్కేపల్లి, కేసారం, సయ్యదలీపూర్, ఇజ్రాచిట్టెంపల్లి, పల్లెగుట్ట తాండా గ్రామాల హిందూ బంధువులు పాల్గొన్నారని వెల్చాల్ గ్రామ ఉపమండలం హింధూ సమ్మేళన సమితి నిర్వాహకులు తెపారు. కార్యక్రమ అనంతరం అన్నవితరణ నిర్వహించారు. స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపెద్దలు పర్యవేక్షించారు.







మండప నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

## మండపం నిర్మాణానికి శ్రీకారం

షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త: జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం క్రమంగా పర్యాటక్షేత్రంగా మారుతుందని, భక్తుల సంఖ్య పెరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఆలయ పరిధిలో నైరుతి మూల రాతి మండపం నిర్మాణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది భక్తులు నిత్యం విచ్చేసి ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది వాస్తుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్, భూపాల్, దంగు శ్రీనివాస్, శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వీడండి

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తరలించినప్పటికీ 50శాతం కూడా కొనుగోలు చేయలేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ టిఆర్ఎస్ నాయకులు కప్పాటి పాండురంగా రెడ్డి విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాల పేరుతో, ఆరబెట్టిన ధాన్యంపై కూడా తేమ ఎక్కువ ఉంది అని సాకు చెబుతూ క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా అవసరమైనంత మేర గన్నీ బ్యాగులు అందించాలని డిమాండ్ చేశారు. తేమ శాతం పేరుతో రైతులను వేధించే మిల్లర్లు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని.. లేనిపక్షంలో రైతుల పక్షాన ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## వేతనాల పెంపులో శాస్త్రీయత లేదు

**షాద్‌నగర్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సవరించిన వేతనాలలో శాస్త్రీయత లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రాజు విమర్శించారు. ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కోటి 11 లక్షల మంది కార్మికులకు ప్రకటించిన వేతనాలు పెరిగిన ధరలకు అణుగుణంగా లేవన్నారు. కార్మికులు, కార్మిక సంఘాల చేసిన డిమాండ్‌లను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పెరిగి ధరలకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

**పూర్తిస్థాయిలో న్యాయం జరిగింది: ఐఎన్టీయూసీ**

గత ప్రభుత్వ నిరక్ష ్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి. రఘు వేరొక ప్రకటనలో విమర్శించారు. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించారని గుర్తు చేశారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసిందని భవిష్యత్తులో కూడా చేస్తుందని ఎవరిని కుట్రలు పన్ని కార్మిక లోకాన్ని అణచివేశారో ప్రభుత్వం గ్రహించి వారికి ఇప్పుడు న్యాయం చేసిందని దీని పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐఎన్టీయూసీ తరపున ధన్యవాదాలు తెలిపారు.



కుసుమశ్రీని అభినందిస్తున్న అధ్యాపక బృందం

## అనురాగ్ వర్సిటీ విద్యార్థినికి డాక్టరేట్

**ఘట్‌కేసర్ రూరల్, మే 22, ప్రభాతవార్త:** పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థి మల్లికంటి కుసుమశ్రీ కి డాక్టరేట్ సాధించినట్లు యూనివర్సిటీ అధ్యాపకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని యూనివర్సిటీ అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు. డాక్టరేట్ సాధించిన మల్లికంటి కుసుమశ్రీ యూనివర్సిటీలో ఈసీఈ చదువుతోంది. ప్రిప్రాసెసింగ్ ఎన్‌హాన్స్‌డ్ డీప్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ మైటోసెస్ డిటెక్షన్ ఇన్ బ్రెస్ట్ హిస్టోపథాలజీ అనే అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు. విద్యార్థినికి మార్గదర్శకుడిగా డాక్టర్ ఎస్. సతీశ్ కుమరన్ పర్యవేక్షణలో డాక్టరేట్ సాధించినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన విద్యార్థిని యూనివర్సిటీ డీన్ ముత్తారెడ్డి, సతీశ్ కుమరన్, ఈసీఈ హెడ్ హరికృష్ణ, సికిందర్ బాబా తదితరులు అభినందించినట్లు తెలిపారు.

## డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొడంగల్,మే 22ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీ కి చెందిన రేషన్ డీలర్ జి.విజయలక్ష్మి ఆనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న కొడంగల్ మండల డీలర్ల సంఘం సభ్యులు అమె బౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సంఘం తరపున రూ.14వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్ర మంలో రేషన్ డీలర్లు భాస్కర్, కానుకుర్తి నర్సిరెడ్డి, డీలర్ పూరిశేఖర్, రాహుఫ్, డీలర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీలర్లు

## పదెకరాల ప్రభుత్వ భూమికి విముక్తి

**రంగారెడ్డి, అర్బన్ మే 22, ప్రభాతవార్త :** శంషాబాద్ ఎయిర్‌పోర్టు కాలనీలో హైడ్రా, శంషాబాద్ రెవెన్యూ అధికారులు కలిసి ప్రభుత్వ భూమి 10ఎకరాలను కబ్జాదారుల నుంచి కాపాడారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు కాలనీ సమీపంలో సర్వే నెంబర్ 626/1లో 10 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గతంలో దీనికి సంబంధించి కోర్టులో కేసు ఉండగా ఇటీవల కేసు వెకేట్ అయింది. ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న ఈ భూమిలో అక్రమార్కులు ప్రస్తుతం నిర్మాణాలు చేపట్టారు. దీనిపై హైడ్రా అధికారులకు సమాచారం ఇవ్వడంతో తహసీల్దార్ అమరలింగంగౌడ్ శుక్రవారం భారీ పోలీస్ సిబ్బందితో రంగంలో దిగి ప్రభుత్వ భూమిలో ఉన్న నిర్మాణాలను జేసీబీల సహాయంతో నెలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కాపాడడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కబ్జాలను తొలగిస్తున్న హైడ్రా అధికారులు

## 10 కేజీల గంజాయి పట్టివేత

**రంగారెడ్డి అర్బన్ మే 22,ప్రభాతవార్త :** బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ప్రయాణికుని వద్ద 10 కేజీల గాంజాని కస్టమ్స్ అధికారులు గుర్తించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు గాంజాని ప్యాకెట్లలో అమర్చి లగేజీ బ్యాగేజ్ కింది భాగంలో పెట్టి తరలించే ప్రయత్నం చేయగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన నిందితుని లగేజీ స్కానింగ్ చేయడంతో గాంజా బయటపడింది.గాంజా విలువ దాదాపు 6 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.గాంజా స్వాధీనం చేసుకున్న అధికారులు నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

# కబ్జాదారులను వదిలేది లేదు

**సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు**
**తహసీల్దార్ రాజేశ్**




**జవహర్ నగర్, మే 22, ప్రభాతవార్త:** సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలను సహించేది లేదని, కబ్జాదారులపై ప్రత్యేక దృష్టి పెట్టామని కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేశ్ హెచ్చరించారు.

జవహర్‌నగర్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను శుక్రవారం అధికారులు కూల్చివేశారు. తహసీల్దార్ రాజేశ్ ఆదేశాల మేరకు గిర్దావర్ సత్యనారాయణ సమక్షంలో ప్రగతినగర్, బీజేఆర్ నగర్, కార్మిక్ నగర్ ప్రాంతాల్లో ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను ఇప్పటికే గుర్తించి కంచెలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకపై ఎవరైనా కొత్తగా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


డ్వాక్రా భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ చొప్పరి ధనలక్ష్మి ,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు

## డ్వాక్రా భవన నిర్మాణానికి భూమిపూజ

**కేశంపేట ,మే 22, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని కొనాయపల్లి గ్రామంలో డ్వాక్రా భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించిన కోనాయిపల్లి గ్రామ సర్పంచ్ సొప్పరి ధనలక్ష్మి ‌ ్మ రామకృష్ణ ముదిరాజ్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సాధికారతకు డ్వాక్రా భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు ఈ భవనం కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ హనుమంత్ నాయక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


బాధితురాలు బేగరి పోచమ్మతో పోలీసులు

## గాండ్లగూడలో పట్టపగలు చోరీ

**వృద్ధురాలిపై దాడి చేసి పుస్తెలతాడుతో పరారీ**

**యాచారం,మే22, ప్రభాతవార్త:** యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాండ్లగూడ గ్రామంలో శుక్రవారం పట్టపగలే ఓ దుండగుడు హల్‌చల్ చేసి కలకలం సృష్టించాడు. ఓ వృద్ధురాలి ఇంట్లోకి పథకం ప్రకారం చొరబడి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు గుంజుకుని పరారయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాండ్లగూడ గ్రామానికి చెందిన దేవరకొండ పోచమ్మ (70) శుక్రవారం ఉదయం తన ఇంటి ముందు కూర్చొని ఉంది. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి, ఆమె మెడలో ఉన్న సుమారు 3.5 తులాల బంగారు పుస్తెలతాడుతోపాటు బంగారు గుండ్లను బలవంతంగా దోపిడీ చేశాడు. వెంటనే అక్కడే సిద్ధంగా ఉన్న బైక్‌పై పరారయ్యాడు. ఆకస్మాత్తుగా జరిగిన ఈ ఘటనతో బాధితురాలు తీవ్ర భయాందోళనకు గురైంది. వెంటనే యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ నందీశ్వర్‌రెడ్డి తెలిపారు. నిందితుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సిసి ఫుటేజీని పరిశీలిస్తున్నామని, త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని హామీ ఇచ్చారు. పట్టపగలు దోపిడీ నేపథ్యంలో పోలీసులు గస్తీ పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**-పాల్గొన్న ఆదర్శ రైతులు**


హార్టికల్చర్ అధికారి నవీన, రైతులు రాములు సత్తయ్య నరసింహ లక్ష్మయ్య భాస్కర్

**యాచారం,మే 22, ప్రభాతవార్త:** యాచారం మాడుగుల మండల కు చెందిన ఆదర్శ రైతులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. యాచారం మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కాశమల్ల రాములు, చౌదర్పల్లి మాజీ సర్పంచ్ గౌర నరసింహ, మాడుగుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సుర మల్ల సత్తయ్య, రైతు తిరగమల్ల లక్ష్మయ్య యువరైతు బండ భాస్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయంపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నూతన వ్యవసాయ పరిశోధనలు విప్లవాత్మకమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడిలపై పరికరాలు కార్యక్రమాలను రైతులకు వివరించారు.

## వ్యవసాయంలో మెలుకువలు పాటించి లాభాలు పొందాలి



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త కనకదుర్గ

**తలకొండపల్లి, మే 22, ప్రభాతవార్త:** ప్రస్తుతం రైతులు వ్యవసాయ రంగంలో తగు మెలకువలు అధికారుల సూచనలు పాటించి అధిక లాభాలు పొందాలని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త కనకదుర్గ, అంజయ్య లు అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో గల రైతు వేదికలో రైతులతో వ్యవసాయ రంగంలో మెలకులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .


మజ్జిగ పంపిణీ చేస్తున్న సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి

## ఉపాధి కూలీలకు వేసవిలో జాగ్రత్తలు

**తలకొండపల్లి, మే 22, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గ్రామ సర్పంచ్ బురుజు పుష్పమ్మా అంజన్ రెడ్డి పలు సూచనలు సలహాలు చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రస్తుతం వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండడంతో కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉదయం వేళలోనే పనులకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటల వరకే పనులు ముగించుకోవాలన్నారు. వేసవిలో ఎండలో పనిచేస్తే వడదెబ్బకు తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదం ఉందని వారికి సూచన చేశారు. అనంతరం కూలీలుగా పనిచేస్తున్న వారందరికీ మజ్జిగ ప్యాకెట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బురుజు పుష్పమ్మ అంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్ పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని పాఠశాలలో విద్యార్థులను చేర్పించవద్దు

**పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్**

**చేవెళ్ల, మే 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ పర్మిషన్ లేని పాఠశాలల్లో అడ్మిషన్లు చేయొద్దని పీడీఎస్యూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేశ్ స్పష్టం చేశారు. శుక్రవారం చేవెళ్లలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ గుర్తింపులేని పాఠశాలలో అడ్మిషన్లు చేస్తే విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించే ముందు ప్రభుత్వ అను మతులు, బస్సుల పర్మిషన్లు తప్పనిసరిగా పరిశీలించాకనే నిర్ణయం తీసు కోవాలన్నారు. 2009 విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు కావాల్సి న అన్ని వసతులు ఉన్నాయా లేవా చూసి తెలుసుకోవాల్సి న భాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. చిన్న పిల్లలకు చదువు చెప్పడానికి వ్యాపార ఆలోచనలతో ఉన్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు 40 వేల నుంచి 60 వేల వరకు ఫీజులు తీసుకుంటూ వ్యా పారాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు.



పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్

## బేటి బచావ్ బేటి పడావ్ నినాదంతో బైక్ యాత్ర

**మేడ్చల్ యువకుడు దేశ వ్యాప్త బైక్ యాత్రకు శ్రీకారం**



విష్ణువర్ధన్‌ను సన్మానిస్తున్న సిఐ సత్యనారాయణ

**మేడ్చల్, మే 22, ప్రభాతవార్త :** మేడ్చల్‌కు చెందిన యువకుడు విష్ణువర్ధన్ నాగప్ప మోటార్స్ సౌజన్యంతో ద్విచక్ర వాహనంపై యాత్రకు శ్రీకారం చుట్టగా మేడ్చల్ సీఐ సత్యనారయణ మేడ్చల్‌లో యువకుడి యాత్రను శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. యువకులు దేశం కోసం, బాలికల రక్షణ కోసం అవగాహన కల్పిం చేందుకు గాను ఇలాంటి యాత్ర చేయడం అభినం దనీయమని ఈ సంద ర్భంగా సిఐ అన్నారు. మేడ్చల్‌లో ప్రారంభించిన ఈ బైక్ యాత్ర సియాచిన్ మీదుగా కాశ్మీర్ చేరుకుని అక్కడి నుండికన్యాకుమారి వరకు 18రోజులు పాటు 7 వేల కిలోమీటర్ల యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు నర్సింగ్ గౌడ్, వెంకటేష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**-ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 5:30 నుండి 10 గంటల వరకే పనులు**
**-సర్పంచ్ పద్మ వెంకటరాములు,పంచాయతీ కార్యదర్శి బసంత్**

**దౌల్తాబాద్,మే 22,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జాతాయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గ్రామ సర్పంచ్ పద్మ వెంకట్‌రాములు,పంచాయతీ కార్యదర్శి బసంత్ కలిసి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు,అవసరమైన టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలు తీసుకోవాల్సి న పలు జాగ్రత్తలను వారికి వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పని వేళల్లో మార్పులు చేసినట్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

కూలీలందరూ ఉదయం 5:30 గంటలకే పనులకు హాజరై,ఎండ ముదరక ముందే అంటే ఉదయం 10 గంటలకు పని ముగించుకుని ఇళ్లకు వెళ్లాలని వారు సూచించారు. అదేవిధంగా,గ్రామంలో జాబ్ కార్డులు లేని అర్హులైన వారు ఉంటే,వారికి వెంటనే కొత్త జాబ్ కార్డులు మంజూరు చేసి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఈ సంధర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.


కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు,టాబ్లెట్లను అందజేస్తున్న సర్పంచ్,పంచాయతీ సెక్రటరీ

# మంటలు అంటుకొని కూలిన చెట్టు

**-తక్షణమే స్పందించిన పోలీసులు**

**కేశంపేట, మే 22, ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రం నుండి కొత్తపేట వెళ్లే మార్గమధ్యమంలో ప్రమాదవశత్తు చెట్టుకు మంటలు అంటుకొని రోడ్డుపై పడిపోవడంతో అటుగా వెళుతున్న బాటసారులకు అంతరాయం ఏర్పడింది. తక్షణమే సమస్యను గుర్తించిన కేశంపేట సిఐ నరహరి తమ పోలీసులు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడి ఉన్న చెట్టును జెసిబి సహాయంతో తొలగించి బాటసారిలకు అంతరాయం లేకుండా చేశారు. పోలీసుల కృషి నీ వారు నిబద్ధతతో స్పందించిన పనితీరును స్థానికులు ప్రత్యేకంగా సిఐ నరహరి మరియు పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.


రోడ్డుపై పడిన చెట్టును తొలగిస్తున్న పోలీసులు




# లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**-ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో చెక్కులు మంజూరు**

**కేశంపేట మే 22 ప్రభాతవార్త :** వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులపాలైన నిరుపేదలకు అండగా ఉండి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో కేశంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయా గ్రామాల సర్పంచులు మాజీ ఉపసర్పంచ్ బి ఆర్ఎస్ నాయకులు అందజేశారు. దత్తాయపల్లి గ్రామానికి చెందిన కే. శ్రీశైలం,పుట్టోని గూడ గ్రామానికి చెందిన బి.నర్సింహులు, కొత్తపేట గ్రామానికి చెందిన ఎం.యాదగిరి,డి.రజిత,సంతాపూర్ గ్రామానికి చెందిన ఎన్ .మల్లేష్, కాకు నూర్ గ్రామానికి చెందిన కే శివశంకర్, ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన కే. దిపాల్, బైర్కాన్ పల్లి గ్రామానికి చెందిన సి.జంగయ్య మరియు ఎస్ .లక్ష్మి ‌ ్మ తదితరులకు మంజూరైన 2,86,500 విలువగల చెక్కులను కేశంపేట మండల సర్పంచులు మరియు బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి కాకునూర్ సర్పంచ్ రాజు, భైఖాన్ పల్లి సర్పంచ్ భైకాని శమంతా యాదయ్య, మాజీ సర్పంచ్‌లు తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు, యారం శేఖర్ రెడ్డి, కమలేకర్ నవీన్ కుమార్,యాదగిరి రావు, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మమ్మ కృష్ణయ్య,జగన్ నాయక్, జరుపుల రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ రమాదేవి, బి ఆర్ ఎస్ నాయకులు యాదయ్య యాదవ్ తుకారాం నాయక్, శివ యాదవ్ జగన్ రెడ్డి, కృష్ణ అశోక్, సూరమోని శంకర్ అల్వాల శేఖర్, మరియు మండల పరిధిలోని ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ నాయకులు యువకులు


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న నాయకులు

# రైతులకు గన్ని బ్యాగులు వెంటనే అందించాలి

**బిఆర్ఎస్ నాయకులు**

**దోమ,మే 22, ప్రభాతవార్త:** వరి పండించిన రైతులకు గన్ని బ్యాగులు వెంటనే అందించాలని దోమ మండలబిఆర్ఎస్ నాయకులు సర్పంచుల సంఘం మాజి అధ్యక్షులు రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు దోమ మండల కేంద్రములోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ 99 రోజులు ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమములో ధాన్యంకొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తుంటే రైతుల ఇబ్బందులు తప్పేవని అన్నారు. గన్ని బ్యాగులు కోసం రైతులు చెప్పులు అరిగేలా తిరుగుతుంటే ఖాళీ సంచులు అందుబాటులో లేవని తెలిపారు. దోమ లింగన్‌పల్లి గ్రామాలకుకలిపి ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వరి కోతలు మొదలై నెల రోజులు దోమ డిసిఎంఎస్ కేంద్రములో కేవలం 25 శాతం సంచులు మాత్రమే అందించారని తెలిపారు. ఈ విషయంపై డిసిఎంఎస్ అధికారులకు విన్నవించిన సరిపడా ఖాళీ సంచులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దోమ మండలములో ఐకెపి,పిఎసిఎస్,డిసిఎంఎస్ ఆధ్వర్యములో 16 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తున్నారని ఇప్పటి వరకు లక్షా ఇరువైవేల బస్తాలు మాత్రమే అందించారని ఇంకా సగం మంది రైతులకు సరిపడా ఖాళీ సంచులు అందలేదని వర్షాలకు ధాన్యం తడుస్తుందని ఇప్పటికైన అధికారులు స్పందించి రైతులకు సరిపడాఖాళీ సంచులు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్,వార్డు మెంబర్ మైను తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ మండలంలో ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన చేపట్టాలి

**రైతులను ఆదుకోవాలని బీజేపీ డిమాండ్**

**మేడ్చల్, మే 22, ప్రభాతవార్త :** మేడ్చల్ మండల పరిధిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు చేసి, రైతులకు పూర్తి మద్దతు ధర చెల్లించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మేడ్చల్ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ, రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యం చేతికి వచ్చి రోజులు గడుస్తున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. ధాన్యం కొనుగోలులో జరుగుతున్న ఆలస్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎల్లంపేట మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచుల కొరత ఉందనీ, రవాణా సౌకర్యాల లేమి, తూకాలలో అవకతవకలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. రైతులకు ఎలాంటి తరుగు లేకుండా పూర్తి మద్దతు ధర చెల్లించి, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా నాయకుడు చీర్ల సత్యనారాయణ, మేడ్చల్ మున్సి పాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు జకట ప్రేమ్ దాసు, కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఎల్లంపేట మున్సి పాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శులు మహేష్, ప్రకాష్ ముదిరాజ్, నాయకులు ధాత్రిక లక్ష్మణ్ వంజరి, చెరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సర్వేశ్వర రెడ్డి, మైసరి రాజు వంజరి, విష్ణు గౌడ్, బొజ్జ రాఘవ రెడ్డి, మహేష్, జకట బాబు రాజు, ఎన్.ఎస్. గౌడ్, పురుషోత్తం, బొజ్జ వంశీ, బాబు గౌడ్, రతన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# -వార్త కథనానికి స్పందన.. బాధిత కుటుంబానికి పరామర్శ

**-ఈర్లపల్లి గ్రామంలో తహసీల్దార్ ఆదేశాలతో విచారణ**

**దౌల్తాబాద్,మే 22,ప్రభాతవార్త:** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం ఈర్లపల్లి గ్రామంలో భారీ ఈదురు గాలులకు భారీ రేకుల షెడ్డు పడి బొమ్మన్‌గారి హన్మంతు అనే వ్యక్తి ఇల్లు ధ్వంసమైన సంఘటనపై 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు తక్షనమే స్పందించారు. శుక్రవారంరోజున మండల తహసీల్దార్ గాయత్రి,ఆర్ఐ సునీల్ ఆదేశాల మేరకు జీపీఓ శ్రీశైలం ఈర్లపల్లి గ్రామానికి చేరుకొని క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ప్రమాదం జరిగిన తీరును,ధ్వంసమైన ఇంటిని పరిశీలించి బాధితులతో మాట్లాడారు. నష్టానికి సంబంధించిన వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిన అంద జేస్తామని,నిస్సహాయస్థితిలో ఉన్న ఆకుటుంబానికి ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చేస్తామని ఈ సంధర్భంగా అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీపీఓ నాగరాజ్,గ్రామస్తులు పాల్గొన్నారు.


ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న జీపీఓ శ్రీశైలం,నాగరాజ్

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన వడ్ల నందు

**మోమిన్‌పేట్, మే 22. ప్రభాతవార్త:** వరి పండించే రైతులకు ప్రభుత్వం పీఏసీఎస్ ద్వారా పంటకు తగిన మద్దతు ధర చెల్లించి సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మోమిన్‌పేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం, మరియు మేకవనంపల్లి, పీఏసీఎస్ పరిధిలోని రాళ్లగుడుపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేద్రాలను వడ్ల నందు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో రైతులు పండించే వరి ధాన్యాన్ని తగిన మద్దతు ధర చెల్లించి సకాలంలో కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వడ్ల నందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ పక్క రైతు సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులపట్ల సవతి ప్రేమ చూపిస్తూ కాలయాపన చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కనుకా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులపట్ల కన్నెత్తి చూడని వారు నిరంతరం చెమటోర్చి పండించిన పంటలను తగిన గిట్టుబాటు ధర కల్పించి సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి పార్టీ అధ్యక్షులు గొంగ్లూరు ఆశిరెడ్డి, మండల సర్పంచులు మహిపాల్ నాయక్, రాజూచవహాన్, మల్లారెడ్డిగూడెం సర్పంచ్ తనయుడు విక్రంరెడ్డి, మాజీ సర్పంచ్ లు వెంకటరెడ్డి, మండల బీజేపి పార్టీ ప్రధానకార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, యాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


వరికొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న వడ్ల నందు


వరిపంట రైతులతో మాట్లాతున్న నాయకులు.